షణ్ముఖ
# వెలుగు
SHANMUKHAVELUGU

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

ONE click ePaper www.shanmukhavelugu.com

Good for Health Best for Readers PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 191

సోమవారం 20 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.


## ఆగస్టు 1న చరిత్రలో నిలిచిపోయేలా
# భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం

- భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు
- ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది మైలురాయి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- జీఎంఆర్ నిర్మించిన ఈ ప్రాజెక్ట్ తొలిదశ వ్యయం రూ. 4,592 కోట్లు
- తొలిదశలో ఏటా 63 లక్షల మంది ప్రయాణికులకు సేవలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 19)

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది. విశాఖపట్నం సమీపంలోని భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో గత కొంతకాలంగా ప్రారంభోత్సవ తేదీపై నెలకొన్న ఊహాగానాలకు తెరపడింది. శనివారం సాయంత్రం విమానాశ్రయ నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన చంద్రబాబు, ఈ కీలక ప్రకటన చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని

2

## తెలుగు సినిమా మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 19)

72వ జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. సినిమా కీర్తిని మరింత పెంచి, తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఎనలేని గర్వకారణంగా నిలిచిన నటీనటులు, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, చిత్ర బృంద సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు చెప్పారు. కళ, సంస్కృతి, సినిమా మన గుర్తింపునకు, వారసత్వానికి బలమైన స్తంభాలని సీఎం వ్యాఖ్యానించారు. తెలుగు సినిమా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, తన ప్రతిభతో రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీతలందరికీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు, మరెన్నో ప్రశంసలు దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ బెస్ట్ విషెస్ తెలిపారు. 72వ జాతీయ చలన చిత్ర పురస్కార విజేతలను సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. నిహారిక కొణిదెల నిర్మించిన కమిటీ కుర్రోళ్లు ఉత్తమ చిత్రంగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. నేషనల్ ఫిలిమ్స్‌లో 9 అవార్డులతో టాలీవుడ్ సత్తా చూపించడం గర్వంగా ఉందని దుర్గేష్ హర్షం వ్యక్తంచేశారు. కథ, నటన, సాంకేతిక నైపుణ్యం, కాస్ట్యూమ్ డిజైనింగ్, మేకప్, నిర్మాణ విలువలు ఇలా అన్ని విభాగాల్లో తెలుగు సినిమా ప్రతిభ చాటిందని కొనియాడారు.

## శాంసంగ్ కీలక నిర్ణయం..
### అమెరికాలో ఉద్యోగాల కోత

అమెరికాలో ఉద్యోగాలకు కోత పెట్టిన శాంసంగ్
న్యూజెర్సీ నుంచి టెక్సాస్‌కు మారనున్న ప్రధాన కార్యాలయం
739 మంది ఉద్యోగులపై ప్రభావం, కొందరికి తొలగింపు
ఏఐ చిప్‌ల వ్యాపారం జోరుగా ఉన్నా మొబైల్ విభాగం నష్టాల్లోకి
టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా సంస్థాగత మార్పులని వెల్లడి




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 19)

ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికాలో తన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. న్యూజెర్సీలోని తన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికా (ఎస్ఈఏ) ప్రధాన కార్యాలయాన్ని ▶2లో

## బూత్ స్థాయిలో పార్టీనిబలోపేతం చేసేలా వ్యూహం




(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 19)

బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేలా వ్యూహాలు ఉండాలని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు తరుణ్ చుఘ్ సూచించారు. విజయవాడలో శనివారం నిర్వహించిన భాజపా రాష్ట్రస్థాయి సంస్థాగత సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ ప్రతిష్ఠ పెంచే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో భాజపాను బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టడమే లక్ష్యంగా ▶2లో

## 22 నుంచి నౌకాదళ సేవల్లోకి 'ఐఎన్ఎస్ మాలవన్'



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 19)

భారత నౌకా దళంలోకి మరో యుద్ధనౌక చేరబోతుంది. కొచ్చిలో ఈ నెల 22న ఐఎన్ఎస్ మాలవన్ యుద్ధనౌకను ప్రారంభించనున్నారు. ఈ మేరకు నావికాదళ వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ నౌక శ్రేణికే చెందిన ఐఎన్ఎస్ మహేను 2025 నవంబరులో జాతికి అంకితం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రెండో నౌకగా మాలవన్‌ను నౌకాదళ విధుల్లోకి తీసుకురానున్నారు. ఇదే నౌక పేరుతో ఉన్న పూర్వ మాలవన్ నౌకను 2003 జనవరి 3న తన సేవల నుంచి వీడ్కోలు పలికారు.

## పార్లమెంటు చర్చల్లో.. 'దేశం ముఖ్యం' అన్న భావన కనిపించాలి

రాష్ట్ర ప్రయోజనాల సాధనకు కృషి చేయండి
పార్టీ ఎంపీలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
పవన్ కల్యాణ్‌తో పార్టీ ఎంపీలు ఉదయ శ్రీనివాస్, బాలశౌరి, లింగమనేని రమేష్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 19)

'పార్లమెంటు చర్చల్లో జాతీయ దృక్పథంతో రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించాలి. నేషన్ ఫస్ట్ అన్న భావన స్పష్టంగా ప్రతిఫలించాలి. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన అంశాలను బలంగా వినిపించాలి' అని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో శనివారం ఆయన జనసేన ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, లింగమనేని రమేష్‌లతో భేటీ అయ్యారు. 'రాష్ట్రానికి ప్రయోజనం కలిగించే ప్రతి అంశంపైనా పార్టీ తరపున గళం వినిపించాలి. కేంద్రం నుంచి ఏపీకి రావాల్సిన నిధులు, పెండింగులో ఉన్న ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలపై ▶2లో

## విజయవాడ విమానాశ్రయంలో హబ్ అండ్ స్పోక్ సేవలు




(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 19)

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విదేశీ ప్రయాణాలు సులభతరం చేసేలా త్వరలో 'హబ్ అండ్ స్పోక్' విధానాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. దీనివల్ల విదేశాలకు వెళ్లే వారికి ఇమిగ్రేషన్ పరంగా ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. అమెరికా వెళ్లేందుకు విజయవాడ విమానాశ్రయంలోనే లగేజీ చెక్-ఇన్, ఇమిగ్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుని.. డొమెస్టిక్ విమానంలో దిల్లీ విమానాశ్రయంలో దిగి, లగేజీ తీసుకునే అవసరం లేకుండా నేరుగా అంతర్జాతీయ టెర్మినల్‌కు వెళ్లి అమెరికా విమానం ఎక్కే వెసులుబాటు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రయోగాత్మకంగా వారణాసిలో ప్రారంభించిన ఈ విధానాన్ని ఈ నెల 25 నుంచి విజయవాడ, విశాఖపట్నంతోపాటు మరో 8 చోట్ల ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. విజయవాడ విమానాశ్రయంలో రూ.77కోట్లతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన విమాన రాకపోకల నియంత్రణ (ఏటీసీ) నూతన భవనాన్ని ఎంపీలు వల్లభనేని బాలశౌరి, కేశినేని చిన్నితో కలిసి రామ్మోహన్‌నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కీలకమైన ఏటీసీ 40-50 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత భవనంలోనే కొనసాగిందని, ప్రస్తుతం విజయవాడకు విమానాల రద్దీ పెరిగిన నేపథ్యంలో కొత్త ఏటీసీ భవనాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం కొచ్చిన్‌తోపాటు, అహ్మదాబాద్, గోవా, దుబాయ్‌లకు సర్వీసులు నడపాలని ఎంపీలు బాలశౌరి, చిన్ని మంత్రిని కోరారు.

## ట్రంప్ సంతకానికి విలువే లేదన్న మాట.. ఇరాన్ సుప్రీం లీడర్ సెటైర్లు!

ఎంఓయూను అమెరికానే ఉల్లంఘించిందన్న ఇరాన్
దీంతో ట్రంప్ సంతకానికి విలువే లేదని తేలిందన్న సుప్రీం లీడర్
ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం ఆ దేశ వైఖరి అంటూ విమర్శలు
ఒత్తిడి తీసుకురావాలని యత్నిస్తే మరచిపోలేని గుణపాఠం నేర్పుతామని హెచ్చరిక





(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 19)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకానికి ఎలాంటి విలువ లేదని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ విమర్శించారు. ఇటీవల ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన శాంతి అవగాహన ఒప్పందం (ఎంఓయూ)ను అమెరికానే ఉల్లంఘించిందని ఆరోపించారు. దీంతో ట్రంప్ సంతకం విలువలేనిదనే విషయం మరోసారి రుజువైందని అన్నారు. ▶2లో

## ఏపీలో పెట్టుబడులు పెట్టండి..

రాజకీయ జోక్యానికి తావుండదు
టూర్ ఆపరేటర్లతో మంత్రి కందుల దుర్గేష్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 19)

పర్యాటక రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, ఎలాంటి రాజకీయ జోక్యాలు ఉండవని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. దిల్లీలో శనివారం.. అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా (ఏడీటీవోఐ) నిర్వహించిన ఆలిండియా ఛాప్టర్ ఛైర్మన్ల సమావేశం-2026లో మంత్రి మాట్లాడారు. ▶2లో

మొదటి పేజీ తరువాయి

## ఆగస్టు 1న చరిత్రలో నిలిచిపోయేలా

# భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం

అధికారులను ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని పర్యాటకం, పోర్టులు, జాతీయ రహదారులు, పారిశ్రామిక ప్రగతితో కలిసి ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రను 'అన్‌స్టాపబుల్' శక్తిగా మారుస్తుందని ఆయన పేర్కొన్నారు.విజయనగరం జిల్లా భోగాపురం వద్ద, విశాఖ నగరానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి-16కు సమీపంలో సుమారు 2,200 ఎకరాల విస్తీర్ణంలో ఈ విమానాశ్రయాన్ని నిర్మించారు. ప్రఖ్యాత మౌలిక సదుపాయాల సంస్థ జీఎంఆర్ గ్రూప్‌కు చెందిన 'జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (+ఎ×ఖూూ)' ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. తొలి దశలో భాగంగా రూ. 4,592 కోట్ల వ్యయంతో ఎయిర్‌పోర్టును నిర్మించారు. మొదటి దశలో ఏటా 63 లక్షల (6.3 మిలియన్ల) మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యంతో టెర్మినల్ భవనాన్ని తీర్చిదిద్దారు. భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రెండో దశలో 1.2 కోట్లు, మూడో దశలో 1.8 కోట్ల మందికి విస్తరించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించారు.

ఈ ప్రాజెక్టు పలు ప్రభుత్వాల హయాంలో పురోగతి సాధించింది. 2019 ఫిబ్రవరిలో అప్పటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2024 సెప్టెంబర్‌లో ఈ విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం'గా నామకరణం చేశారు.ప్రస్తుతం విశాఖ నగరంలోని ఐఎన్ఎస్ దేగా నేవల్ ఎయిర్‌బేస్ నుంచి కొనసాగుతున్న పౌర విమానయాన కార్యకలాపాలు దశలవారీగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు మారనున్నాయి. ఈ విమానాశ్రయం చుట్టూ 'ఏరోట్రోపాలిస్'ను అభివృద్ధి చేసే ప్రణాళికలు కూడా ఉన్నాయి. ఈ విమానాశ్రయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర పారిశ్రామిక, పర్యాటక రంగాలకు కొత్త ఊపు వస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# శాంసంగ్ కీలక నిర్ణయం..

## అమెరికాలో ఉద్యోగాల కోత

టెక్సాస్‌కు తరలించడంతో పాటు, పెద్ద ఎత్తున ఉద్యోగాల కోతను ప్రకటించింది. ఈ మార్పుల వల్ల వందలాది మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది.ప్రధాన కార్యాలయాన్ని న్యూజెర్సీలోని ఎంగిల్‌వుడ్ క్లిఫ్స్ నుంచి టెక్సాస్‌లోని ప్లానోకు తరలించే ప్రక్రియలో భాగంగా 739 ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని శాంసంగ్ ధృవీకరించింది. వీరిలో ఎక్కువ మందికి టెక్సాస్‌కు మారేందుకు అవకాశం కల్పించగా, ఆసక్తి చూపని వారిని విధుల నుంచి తొలగించారు. దీనికి అదనంగా, టెక్సాస్‌లోని ప్లానో కార్యాలయంలో మొబైల్ విభాగంతో సహా సుమారు 100 మంది ఉద్యోగులను కూడా తొలగించినట్లు కంపెనీ అంతర్గత పత్రాల ద్వారా వెల్లడైంది. జూన్ 30న సంస్థ వ్యాప్తంగా ఉద్యోగాల కోత ఉంటుందని ఉద్యోగులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. గత కొన్ని వారాలుగా 30 మందికి పైగా సీనియర్ సేల్స్, మార్కెటింగ్ సిబ్బంది తాము కంపెనీని వీడుతున్నట్లు లింక్డ్‌ఇన్‌లో పోస్టులు పెట్టారు.ఈ మార్పులపై శాంసంగ్ స్పందిస్తూ, "వివిధ బృందాలను ఒకేచోటికి తీసుకురావడం ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు, మెరుగైన సహకార వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, ఏఐ ఎకోసిస్టమ్‌లో భాగం కావాలనే లక్ష్యంతోనే టెక్సాస్‌కు మారుతున్నాం," అని వివరించింది. ఇది ప్రపంచవ్యాప్త పునర్వ్యవస్థీకరణ కాదని, కేవలం అమెరికాలోని కార్యకలాపాలను ప్రస్తుత వ్యాపార ప్రాధాన్యతలకు అనుగుణంగా మార్చడమేనని స్పష్టం చేసింది.

ఈ నిర్ణయం వెనుక శాంసంగ్ వివిధ విభాగాల్లోని పనితీరులో ఉన్న వ్యత్యాసమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఒకవైపు ఏఐ ఆధారిత డిమాండ్‌తో సెమీకండక్టర్ (చిప్) వ్యాపారం అద్భుతమైన లాభాలతో దూసుకుపోతుండగా, మరోవైపు యాపిల్, చైనా కంపెనీల నుంచి తీవ్రమైన పోటీ కారణంగా మొబైల్ విభాగం చరిత్రలో తొలిసారిగా నష్టాలను నమోదు చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ఏఐ బూమ్ వల్ల చిప్‌ల ధరలు పెరగడం కూడా టీవీలు, గృహోపకరణాల వంటి కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ విభాగం లాభాలపై ఒత్తిడి పెంచుతోంది. 2026 చివరి నాటికి ప్రధాన కార్యాలయ తరలింపు ప్రక్రియ పూర్తికానుంది. టెక్సాస్‌లో శాంసంగ్‌కు ఇప్పటికే చిప్ ఫ్యాక్టరీలు, మొబైల్ హబ్ ఉన్నాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్, టెస్లా వంటి ఇతర టెక్ కంపెనీలు కూడా తమ కార్యకలాపాలను టెక్సాస్‌కు తరలించడం లేదా ఏఐ వైపు దృష్టి సారించడం వంటి ట్రెండ్‌కు అనుగుణంగానే శాంసంగ్ ఈ చర్యలు తీసుకుంది.

# బూత్ స్థాయిలో పార్టీనిబలోపేతం చేసేలా వ్యూహం

ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ వార్డు సభ్యుల్లాంటి ఏ పదవికైనా పార్టీ తరపున పోటీచేసే సంసిద్ధత ప్రతి కార్యకర్తలో ఉండాలన్నారు. జాతీయ కార్యదర్శి రితురాజ్ సిన్హా పార్టీ విధానాలు, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సమావేశంలో రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, భాజపా శాసనమండలి పక్షనేత సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృ ష్ణారెడ్డి, పార్థసారథి, ఎన్.ఈశ్వరరావు, ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నాగోతు రమేష్‌నాయుడు, దయాకర్‌రెడ్డి, మట్టా ప్రసాద్, లక్ష్మీప్రసన్న, రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు చర్చల్లో.. 'దేశం ముఖ్యం' అన్న భావన కనిపించాలి

దృష్టి సారించాలి. ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రాజెక్టులకు మరిన్ని నిధులు కేటాయించేలా కేంద్రాన్ని ఒప్పించేందుకు యత్నించాలి. ప్రతి అంశంపై నిర్మాణాత్మకంగా చర్చించాలి' అని సూచించారు. రైల్వే ప్రాజెక్టుల ప్రస్తుత స్థితి, పెండింగ్ ప్రాజెక్టులకు ఆమోదం, నిధుల సాధన, కొత్త రైల్వే లైన్లు, ఆర్వోబీల నిర్మాణం, దక్షిణ కోస్తా రైల్వే జోన్ అభివృద్ధి వంటి అంశాలపై పవన్ కల్యాణ్ చర్చించారు. ఈ సమావేశాల్లో కేంద్రం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ అమలు వంటి కీలక బిల్లులు ప్రవేశ పెట్టవచ్చున్న అంచనాల నేపథ్యంలో పార్టీపరంగా అనుసరించాల్సిన వ్యూహాన్ని వివరించారు.

# ట్రంప్ సంతకానికి విలువే లేదన్న మాట..

## ఇరాన్ సుప్రీం లీడర్ సెటైర్లు!

ఇరాన్ ప్రజలకు విడుదల చేసిన సందేశంలో ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు. జూన్ 18న ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య కుదిరిన ఎంఓయూను అమెరికా పదేపదే ఉల్లంఘిస్తోందని విమర్శించారు. ఈ చర్యతో అమెరికా అసలు స్వరూపం మరోసారి బయటపడిందని, ఒప్పందాలను ఉల్లంఘించడం, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం ఆ దేశ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.అమెరికా యుద్ధోన్మాదాన్ని కొనసాగిస్తూ ఇరాన్‌పై మరింత ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నిస్తే మరచిపోలేని గుణపాఠం నేర్పుతామని ఖమేనీ హెచ్చరించారు. రెసిస్టెన్స్ ఫోర్సెస్‌తో కలిసి తగిన సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు.ఈ ఎంఓయూ ప్రకారం 60 రోజుల్లో తుది ఒప్పందంపై ఇరు దేశాలు చర్చలు జరపాల్సి ఉంది. అయితే ఇటీవల ఇరాన్‌పై అమెరికా వరుసగా దాడులు చేయగా, ప్రతిగా ఇరాన్ కూడా గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

అమెరికా ఇప్పటికే ఒప్పందంలోని నిబంధనలను ఉల్లంఘించినందున తాము కూడా ఎంఓయూ కింద ఉన్న నియమాల అమలును నిలిపివేసినట్లు ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాది తెలిపారు. ప్రస్తుతం తమ ప్రాధాన్యం దేశ రక్షణేనని, చర్చల గురించి ఎలాంటి ప్రక్రియ కొనసాగడం లేదని ప్రభుత్వ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

# ఏపీలో పెట్టుబడులు పెట్టండి..

రాష్ట్రంలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని, పీపీపీ విధానంలో పెట్టుబడులు ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ఏడీటీవోఐ జాతీయ అధ్యక్షులు శ్రీవేద్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

**గోల్ఫ్ టూరిజంపై కపిల్‌దేవ్‌తో చర్చలు**

ఏపీలో గోల్ఫ్ టూరిజం విస్తరణకు ఉన్న అవకాశాలపై మంత్రి దుర్గేష్, ప్రముఖ మాజీ క్రికెటర్, గోల్ఫ్ క్రీడాకారుడు, జీటీటీఐ అధ్యక్షుడు కపిల్‌దేవ్‌తో చర్చించారు. నోయిడాలో కపిల్‌దేవ్‌తో మంత్రి శనివారం సమావేశమయ్యారు. విశాఖపట్నం, అమరావతిలలో గోల్ఫ్ పర్యాటకం అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను మంత్రి వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రాష్ట్రంలో పర్యటించాలని కపిల్‌దేవ్‌ను ఆహ్వానించారు.

# ఇరాన్ నిర్ణయాన్ని ఖాతరు చేయను డొనాల్డ్ ట్రంప్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 19)

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన వేళ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అవగాహన ఒప్పందానికి ఇరాన్ కట్టుబడి ఉండకపోవడాన్ని పెద్దగా పట్టించుకోనని అన్నారు. అయితే, ఆ దేశం అణ్వాయుధాలు తయారు చేయకుండా నిలువరించాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఒక న్యూస్ ఛానల్‌తో వ్యాఖ్యానించారు. ఇరుదేశాల మధ్య కుదిరిన ఎంవోయూ నుంచి వైదొలగుతున్నట్లు టెహ్రాన్ చేసిన ప్రకటనపై మీరేమంటారు అని విలేకరి ప్రశ్నించగా.. అలాంటి చర్యలను ఖాతరు చేయబోనన్నారు.పాక్ మధ్యవర్తిత్వంతో అమెరికా- ఇరాన్ మధ్య జూన్ నెలలో తాత్కాలిక అవగాహన ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. 14 పాయింట్లతో కూడిన ఎంవోయూపై ఇరుదేశాల అధ్యక్షులు సంతకాలు చేశారు. ఆ తర్వాత రోజుల వ్యవధిలోనే హర్మూజ్ కేంద్రంగా మళ్లీ ఈ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మొదలయ్యాయి. దాని నిర్వహణపై పట్టు సాధించేందుకు అమెరికా, ఇరాన్ ప్రయత్నించడంతో పరిస్థితులు మొదటికి వచ్చాయి. ఈ క్రమంలోనే ఇరాన్‌లోని మౌలిక సదుపాయాలను అమెరికా లక్ష్యంగా చేసుకోగా.. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలను టెహ్రాన్ టార్గెట్ చేస్తోంది.

# జమ్మూ కశ్మీర్‌లో జల ప్రళయం..

## 12 మంది మృతి

**జమ్మూ కశ్మీర్‌లో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విరిగిపడిన కొండచరియలు**
**12 మంది ప్రాణాలు కోల్పోయిన వైనం**
**పూంచ్, రాజౌరీ జిల్లాల్లో తీవ్ర ఆస్తి నష్టం**
**నిరసన రద్దు చేసుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న సీఎం**
**ఇంకా పలువురి ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న సహాయక చర్యలు**



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 19)

జమ్మూ కశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాలు పూంచ్, రాజౌరీలలో ఆదివారం కురిసిన కుండపోత వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో మొత్తం 12 మంది మరణించారు. ఇంకా పలువురి ఆచూకీ తెలియరాలేదు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వందలాది ఇళ్లు, పాఠశాలలు ధ్వంసమవగా, భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

అధికారుల వివరాల ప్రకారం, పూంచ్ జిల్లాలో 9 మంది మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. రాజౌరీ జిల్లాలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గల్లంతయ్యారు, ఒకరు గాయపడ్డారు. గల్లంతైన వారి కోసం ఆర్మీ, పోలీసులు, స్థానిక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ముఖ్యంగా పూంచ్ జిల్లాలోని సురన్‌కోట్ తహసీల్‌లో నష్టం తీవ్రంగా ఉంది.

ఈ రెండు జిల్లాల్లో కలిపి 130కి పైగా ఇళ్లు, 18 పాఠశాలలు, అనేక వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీ పూర్తిగా స్తంభించిపోయింది. వందలాది ఇళ్లకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. సుమారు 127 కనాల్స్ విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా.

విషయం తెలియగానే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీలో తలపెట్టిన తన నిరసన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని హుటాహుటిన జమ్మూకు చేరుకున్నారు. ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయక చర్యలను సమీక్షించారు. బాధితుల ప్రాణాలను కాపాడటమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఇతర రాజకీయ నేతలు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, బాధితులను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

# షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన సకినాల చందన



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 19)

యర్రగొండపాలెంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పదో తరగతి విద్యార్థిని సకినాల చందన పదో తరగతి 2025-26 పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు గాను 578 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఆమె ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం ప్రతిష్టాత్మక షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపిక చేశారనీ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ రాజు సంగాని, ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ విద్యార్థిని సకినాల చందన, వారి తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ఎంపిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు గర్వకారణమని, ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పాఠశాల డైరెక్టర్లు రామకృష్ణ, శ్రీధర్ గుప్తా పేర్కొన్నారు. స్కూల్‌ఇంచార్జీ రెహమాన్ వైస్ ప్రిన్సిపాల్ జేవి రామకృష్ణ, అకౌంటెంట్ రమాదేవి, ఏ ఒ రామునాయక్ విద్యార్థుల కృషికి తగిన గుర్తింపు లభించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. సకినాల చందన మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు, ఫ్లోర్ ఇంచార్జులు ఆకాంక్షించారు.




# ఇసుక దర్శి-అంబడిపూడికి రూ.6 కోట్ల బీటీ రోడ్డు

## ఎమ్మెల్యే ఏలూరి చొరవతో పనులకు శ్రీకారం

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జులై 19)

దశాబ్దాలుగా మెరుగైన రహదారి కోసం ఎదురుచూస్తున్న ఇసుక దర్శి, అంబడిపూడి గ్రామాల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరనుంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు (సాంబన్న) ప్రత్యేక చొరవతో ఇసుక దర్శి నుంచి అంబడిపూడి వరకు రూ.6 కోట్ల వ్యయంతో బీటీ రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ రహదారి నిర్మాణంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలకు తక్కువ సమయంలో తరలించుకునే అవకాశం కలగనుంది. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర సేవల రాకపోకలకు కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగపడనుంది. పర్చూరు నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో భాగంగా ఈ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.6 కోట్ల నిధులు మంజూరైనట్లు పార్టీ నాయకులు తెలిపారు. తగ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పర్చూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక
20.07.26    సోమవారం




# కూటమిలో ఆర్యవైశ్యులకు తీరని అన్యాయం

### అన్ని రకాల వ్యాపారాలు దెబ్బతిన్నాయి
### ఆర్యవైశ్యులకు లేని ప్రాధాన్యత
### మాజీ రాష్ట్ర మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు
### ఘనంగా ఆర్యవైశ్యులు ప్రకాశం జిల్లా ఆత్మీయ సమ్మేళనం





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 19)**

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోని ఆర్యవైశ్యులకు తీరని అన్యాయం జరుగుతుందని మాజీ రాష్ట్ర మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ మాజీ ఛైర్మన్, వైసీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుప్పం ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 25 నెలల కాలంలో అన్ని రకాల వ్యాపారాలు దెబ్బతిన్నాయని, ముఖ్యంగా ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వం వేధిస్తుందని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్యవైశ్యులపై దాడులకు తెగబడుతూ ఆర్యవైశ్యులను వేధిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు కనీస గుర్తింపు కరువయ్యిందన్నారు. వైస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలోని ప్రతి దేవాలయ కమిటీలలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికీ నామినేటెడ్ పదవులు దక్కలేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఆర్యవైశ్యుల పై ఎనలేని ప్రేమను గుప్పించిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే వారి పై కేసులు పెడుతూ వేధిస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలోని ఆర్యవైశ్యులు నామినేటెడ్ పదవులపై ఎందుకు ప్రశ్నించటం లేదని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చిన జగన్ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య స్థాపించిన ఆర్యవైశ్య మహాసభను కూటమి ప్రభుత్వం రాజకీయ వేదికగా మార్చిందన్నారు. ఆర్యవైశ్య మహాసభలో ఏ పనికావాలన్నా ఎమ్మెల్యేల సిఫార్సులు అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వేధిస్తుందని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్యవైశ్యులపై దాడులకు తెగబడుతూ ఆర్యవైశ్యులను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు కనీస గుర్తింపు కరువయ్యిందన్నారు. వైస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలోని ప్రతిదేవాలయ కమిటీలలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికీ నామినేటెడ్ పదవులు దక్కలేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఆర్యవైశ్యులపై ఎనలేని ప్రేమను గుప్పించిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే వారి పై కేసులు పెడుతూ వేధిస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలోని ఆర్యవైశ్యులు నామినేటెడ్ పదవుల పై ఎందుకు ప్రశ్నించటం లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చిన జగన్ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య స్థాపించిన ఆర్యవైశ్య మహాసభను కూటమి ప్రభుత్వం రాజకీయ వేదికగా మార్చిందన్నారు. ఆర్యవైశ్య మహాసభలో ఏ పనికావాలన్నా ఎమ్మెల్యేల సిఫార్సులు అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇలాగే కొనసాగితే రానున్న కాలంలో మరో ఆర్యవైశ్య మహాసభకు శ్రీకారం (తరువాయి 4లో...)

# వర్జీనియా పొగాకు రైతుల సమర భేరి

### ఈ నెల 29 లోపు పొగాకు కొనుగోలుకు రూ.1000 కోట్లు కేటాయించాలి
### లేనిపక్షంలో 29వ తేదీన సింగరాయకొండ నుండి, గ్రోత్ సెంటర్ వరకు జాతీయ, రాష్ట్ర రహదారులు దిగ్బంధనం
### రైతులను చైతన్యపరిచేందుకు 23 నుండి 26 వరకు మోటార్ బైక్ పొగాకు రైతుల చైతన్య యాత్ర
### అప్పటికి స్పందించకపోతే ఆగస్టు 7వ తేదీన ఛలో అమరావతి కార్యక్రమంతో రైతుల సత్తా చూపుతాం



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 19)**

వర్జీనియా పొగాకు కు గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో ఈ నెల 29వ తేదీన ప్రకాశం జిల్లాలోని రాష్ట్ర, జాతీయ రహదారులను దిగ్బంధిస్తామని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఒంగోలులోని (తరువాయి 4లో...)

# రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- మౌలిక వసతుల కోసం అధిక నిధులు
- మాచవరం, పెదపవని బ్రిడ్జిలను కూడా త్వరలో నిర్మిస్తాం
- చెమిడిదపాడు వద్ద రాళ్లవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమిపూజ
- ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన గుడ్లూరు మండల ప్రజలు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 19)**

జగన్ ప్రభుత్వం, స్థానిక పాలకుల చేతగానితనం కారణంగా కందుకూరు నియోజకవర్గంలో అనేక రోడ్లు దెబ్బతిన్నాయి. కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మోక్షం కలిగింది. అలాగే అవసరమైన చోట్ల కొత్త బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టి ప్రజలు పడుతున్న ఒక్కొక్క ఇబ్బందిని తొలగించేలా ఒక ప్రణాళికతో ముందుకు వెళుతున్నా అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గుడ్లూరు మండలం చెమిడిదపాడు సమీపంలో రాళ్లవాగు పై రూ.2 కోట్లతో నిర్మించబోయే బ్రిడ్జి పనులకు ఎమ్మెల్యే ఆదివారం భూమిపూజ చేశారు. ఏళ్ల తరబడి తాము పడుతున్న అవస్థలు తీరబోతున్నాయని సంతోషం వ్యక్తం చేస్తూ అక్కడికి వచ్చిన నేతలు, ప్రజలు నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రధానంగా ప్రజారవాణాకు సంబంధించి మౌలికవసతుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. వర్షం కురిస్తే రాళ్లవాగు తీవ్రరూపం దాల్చి రాకపోకలకు ఆటంకం కలుగుతుందన్నారు. తాను కూడా అనేకసార్లు ఈ మార్గంలో ఇబ్బంది పడ్డానని గుర్తు చేసుకున్నారు. ఈ సమస్య తీవ్రతను, బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరాన్ని గతంలో నెల్లూరు కలెక్టర్‌గా పనిచేసిన ఆనంద్, ఇతర అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే వివరించారు. అయితే ప్రస్తుతం నిర్మాణానికి రూ.2 కోట్లు సరిపోవని, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లి అదనంగా నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. మన్నేరు పై పెదపవని, సీతారామపురం, మాచవరం గ్రామాల వద్ద, కందుకూరు సమీపంలోని ఎర్రవాగు, చుట్టు గుంట రోడ్డులో వాగుల పై ప్రస్తుతం ఉన్న బ్రిడ్జిలు శిథిలావస్థకు చేరినందున వాటి స్థానంలో కొత్త బ్రిడ్జీల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు తయారు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో వాటి నిర్మాణానికి కూడా శ్రీకారం చుడతామన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పొట్టేళ్ల మురళి, సభ్యులు దివి శేషమ్మ, (తరువాయి 4లో...)

# పిజిఆర్ఎస్ పై క్యూ ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 19)**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పిజిఆర్ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పిజిఆర్ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, (తరువాయి 4లో...)




# రోడ్డును ఆక్రమించిన చెట్ల తొలగింపు షణ్ముఖ వెలుగు కథనానికి స్పందించన అధికారులు






**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 19)**

పుల్లలచెరువు నుంచి గారపెంట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగి రోడ్డును ఆక్రమించిన చెట్లు, పొదలను అధికారులు ఆదివారం జేసీబీ సహాయంతో తొలగించారు. ఇటీవల "రోడ్డును ఆక్రమించిన చెట్లు.. ప్రమాదాలకి ఆహ్వానం పలుకుతున్న పుల్లలచెరువు గారపెంట రహదారి" అనే శీర్షికతో షణ్ముఖ వెలుగులో కథనం ప్రచురితమైంది. దీంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి జేసీబీతో రహదారికి ఇరువైపులా రోడ్డు పైకి విస్తరించిన చెట్లు, పొదలను తొలగించే చర్యలు చేపట్టారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే మహిళలు, రైతులు, వృద్ధులు, విద్యార్థులు, స్కూల్ బస్సులు, ఇతర వాహనదారులకు రాకపోకలు సులభంగా మారాయి. సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్న సంబంధిత ఎంపిడిఓ, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్, చెట్ల తొలగింపు పనుల్లో పాల్గొన్న సిబ్బందికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పై అధికారులు త్వరితగతిన స్పందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. పత్రికలు, అధికారులు సమన్వయంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

**రోడ్డును ఆక్రమించిన చెట్లు ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న పుల్లలచెరువు-గారపెంట రహదారి**

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 15)

పుల్లలచెరువు నుంచి గారపెంట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా చెట్లు, పొదలు అధికంగా పెరిగి రోడ్డుపైకి విస్తరించడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారిపై ప్రతిరోజూ పొలం పనులకు వెళ్లే మహిళలు, రైతులు, వృద్ధులు, ఉద్యోగులు, అలాగే గారపెంట గ్రామం నుంచి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులతో కూడిన స్కూల్ బస్సులు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే చెట్ల కొమ్మలు రోడ్డుపైకి రావడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఒకదానికొకటి దారి ఇచ్చుకోవడం కష్టంగా మారింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో మరియు వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. "ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ప్రమాదం జరగకుండా ముందుగానే చర్యలు తీసుకోవడం ఎంతో ఉత్తమం"

# కూటమిలో ఆర్యవైశ్యులకు తీరని అన్యాయం



చుడతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్యవైశ్యుల పై దాడులు పెరిగాయన్నారు. వై ఎస్ జగన్ హయాంలో ఆర్యవైశ్యులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. వైసీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలో లేకపోయినప్పటికి ఆత్మీయ సమావేశానికి ఇంత పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు హాజరు కావటం మంచి పరిణామమన్నారు. వైస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఎనలేని కృషి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ మాజీ కమిషనర్ రేపాల శ్రీనివాస్, టిటిడి మాజీ సభ్యులు మారుతీ ప్రసాద్, ఎపిపిఎస్సీ మాజీ సభ్యులు ఉబ్బా చంద్రశేఖర్, వైసీపీ రాష్ట్ర నాయకులు ఇట్టా కరుణాకర్, విద్యార్థి విభాగం నాయకులు చైతన్య, వైసీపీ ఒంగోలు నియోజక వర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు, మార్కాపురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ, రాష్ట్ర నాయకులు మేడా బద్రీనాథ్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కొల్లా ఉదయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# వర్జీనియా పొగాకు రైతుల సమర భేరి

మల్లయ్య లింగం భవనంలో ఆదివారం సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ వర్జీనియా పొగాకు గిట్టుబాటు ధరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 1000 కోట్లు నిధులను ఈనెల 28వ తేదీ లోపు విడుదల చేయాలని అన్నారు. లేనిపక్షంలో 29వ తేదీన జిల్లాలోని సింగరాయకొండ నుండి మద్దిపాడు మండలం ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్ వరకు రాష్ట్ర, జాతీయ రహదారులను పొగాకు రైతులు, శనగ రైతులు, మొక్కజొన్న రైతులతో పాటు, అన్ని రకాల పంటలు వేసిన రైతులు, రైతు కూలీలను కలుపుకొని దిగ్బంధనం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా ఈ నెల 23వ తేదీ నుండి 26వ తేదీ వరకు పొగాకు అధికంగా పండించే ప్రాంతాలలో రైతాంగాన్ని చైతన్య పరుస్తూ పొగాకు రైతుల ద్విచక్ర వాహన చైతన్య యాత్ర నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో రైతాంగం విరివి గా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశానికి విదేశీ మార్గద్రవ్యాన్ని అత్యధికంగా తీసుకువచ్చే పంటగా వర్జీనియా పొగాకు ఉందన్నారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పొగాకు బోర్డు ను కూడా ఏర్పాటుచేసి రైతులకు సరసమైన గిట్టుబాటు ధరలు కల్పించేందుకు 1975 నాటికే చట్టం చేయడం జరిగిందన్నారు. చట్టం సక్రమంగా అమలు చేయని కారణంగా ప్రస్తుతం పొగాకు కు ఈ సంక్షోభం ఏర్పడిందని విమర్శించారు. పొగాకు వ్యాపారులు, 'ప్రీ వెరికేటర్స్' లతో చేతులు కలిపి వంచనతో మెజారిటీ రైతాంగ శ్రమను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న బోర్డు ప్రేక్షక పాత్ర వహిస్తూ, పొగాకు రైతులను నిర్లక్ష్యానికి గురి చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 7వ తేదీన చలో అమరావతి కార్యక్రమాన్ని చేపట్టి , రైతాంగ సత్తా అమరావతిలో చాటుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జుజ్జురి జయంతి బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరి నాంచార్లు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ కొండ్ర గుంట సుబ్బారావు, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పమిడి వెంకట్రావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి ప్రభాకర్, రైతు నాయకులు చెరుకూరి శ్రీనివాస్, పరిటాల కోటేశ్వరరావు, ఏపీ రైతు కూలి సంఘం జిల్లా నాయకులు కోడూరి హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు జి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# కాపు హాస్టల్ అడ్మిషన్ల కై దరఖాస్తు చేసుకోండి




(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 19) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల నుండి, చదువుకునేందుకు, గుంటూరు, పరిసర ప్రాంతాల విద్యాసంస్థల్లో చేరిన వారు, 2026 – 27 విద్యా సంవత్సరానికి, కాపు హాస్టల్ నందు అడ్మిషన్ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని, హాస్టల్ నిర్వహిస్తున్న, తెలగ అభ్యుదయ సేవా సమితి కార్యదర్శి, బాలిశెట్టి విజయకుమార్ కోరారు. ఆదివారం మధ్యాహ్నం, ఆయన హాస్టల్ నిర్వాహకులతో కలిసి, కంభం పట్టణంలోని, శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ, బి.టెక్, ఎంబీఏ సీఏ సీపీటీ వంటి కోర్సులతోపాటు వివిధ పోటీ పరీక్షలకు, ఉద్యోగార్థత పరీక్షలకు సిద్ధమవుతున్న వారు తమ హాస్టల్ నందు అడ్మిషన్ పొందవచ్చునని తెలియజేశారు. హాస్టల్ నందు, వసతితో పాటు, భోజనం, జిమ్, లైబ్రరీ, సౌకర్యం, గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా ఆయా పోటీ పరీక్షల కు సిద్ధమవుతున్న వారికి శిక్షణ తదితర సౌకర్యాలు కలవని చెప్పారు. ఆసక్తిగల కాపు, బలిజ, తెలగ, ఒంటరి, మున్నూరు కాపు, తదితర సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులు, 8686555999, 8520871568 సెల్ నెంబర్ ల ద్వారా, తమను నేరుగా సంప్రదించవచ్చునని చెప్పారు. ఈ మీడియా సమావేశంలో గుంటూరు కాపు హాస్టల్ నిర్వాహకులు, దేగల వెంకటేశ్వరరావు, కూటాల కృష్ణ, పరిమి సత్యనారాయణ, శ్రీ సిరిగిరి నరేంద్ర, బలిజ సంఘం ఉపాధ్యక్షులు, తోట కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు, పులి శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి ప్రాధాన్యత





షేక్ పెదబాబు, రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ ప్రసాదరావు, ఈఈ వేణుగోపాల్‌రావు, డిఈ కృష్ణారావు, ఏఈ అనిల్, కాంట్రాక్టర్ గుళ్ళా సుధాకర్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గిరిబాబు, టిడిపి క్లస్టర్ ఇంచార్జిలు చిత్తారి మల్లికార్జున, ఉమ్మనేని సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు, వర్ధినేని వెంకట్రావు, సొసైటీ అధ్యక్షులు కారసాల బ్రహ్మయ్య, దామా వెంకటేశ్వర్లు, పార్టీ నేతలు కారసాల శ్రీనివాసులు, పోలుగంగు కృష్ణ, నూతలపాటి బుల్లియ్య, రావూరి వేణు, పువ్వాడి వేణు, చెన్నారెడ్డి మహేష్, మేకపోతుల రాఘవులు, మేకల మాల్యాద్రి, మద్దసాని కృష్ణ, అల్లం సుమతి, జొన్నలగడ్డ రమణమ్మ, సింగమనేని పద్మ, తల్లపనేని పార్వతి, మద్దసాని శ్రీను, గద్దగుంట శ్రీను, కాకు నాగేశ్వరరావు, చాపల రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ పై క్యూ ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పిజిఆర్ఎస్ పోర్టల్ ఫీడ్ బ్యాక్‌కు చేరుతుందన్నారు. ఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పిజిఆర్ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పిజిఆర్ఎస్‌లో అర్జీలు అందించండి, వాటి పై మీ స్పందన క్యూ ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని ఆయన ఆ ప్రకటనలో కోరారు.



## వైభవంగా చిట్టెంశెట్టి వారి పుష్పాలంకరణ వేడుక

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 19) పట్టణంలోని కేఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం చిట్టెంశెట్టి శ్రీనివాసులు (శివ) భాగ్యలక్ష్మి దంపతుల ప్రథమ పుత్రిక అక్షయ శ్రేష్ట పుష్పాలంకరణ వేడుక ఘనంగా జరిగినది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు హాజరై అక్షయ శ్రేష్టను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నాయకులు దాసరి గురుస్వామి, బోయిల్ల రోషన్ బాబు, భీమవరపు సహదేవుడు, దాసరి రాజు, చిట్టెంశెట్టి సురేష్, వరికుంట్ల వెంకటేశ్వర్లు, కొత్తమద్ది సురేష్, వరికుంట్ల వెంకటసుబ్బయ్య, నాగారపు వెంకటేశ్వర్లు, నలబోలు కోటేశ్వరరావు, పలువురు గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు, బంధుమిత్రులు పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అక్షయ శ్రేష్ట తల్లిదండ్రులు చిట్టెంశెట్టి శ్రీనివాసులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మా కుమార్తె అక్షయ శ్రేష్ట పుష్పాలంకరణ వేడుక కార్యక్రమానికి హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించిన బంధుమిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బ్రాహ్మణ సేవా సమితి కమ్యూనిటీ హాల్లో విద్యార్థిని, విద్యార్థుల పుస్తక వితరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19) బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో రంగారావు చెరువు వద్ద బ్రాహ్మణ సేవా సమితి కమ్యూనిటీ హాల్‌లో బ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులకు పుస్తక వితరణకి దాతలు కామరాజుగడ్డ కాశిబాబు, కామరాజుగడ్డ కుసుమ కుమారి, ఆగిపూడి గిరిజ శాండిల్య, కే మారుతి వినయ్, సాక్షి సుజాత వీరి సహకారంతో బ్రాహ్మణ సేవా సమితి సభ్యుల సహకారంతో విద్యార్థిని, విద్యార్థులకు పుస్తక వితరణ, పెన్నులు ఇచ్చారు. బ్రాహ్మణ సేవా సమితి ఉపాధ్యక్షులు మద్దులూరి హరి ప్రేమ, మహంకాళి శేషయ్య, గంజాం రంగనాథ్ ప్రసాద్, మైనంపాటి సాయికుమార్, ముక్తినూతలపాటి వాసు, కొండపాటూరి అప్పారావు, వాడరేవు రామ్మోహన్‌రావు, శనగవరపు సుబ్బయ్య, శ్రీనివాసశాస్త్రి, మాచిరాజు శ్రీనివాసరావు, ఉప్పలపాటి వంశీ, బాలసుబ్రమణ్యం నాగేశ్వరరావు, నరసింహారావు, ఎస్ ఫణీంద్ర, విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తక వితరణ చేశారు.

## ముద్రగడ పద్మనాభం కు నివాళులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 19) కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు కాపు ఉద్యమ నేత మాజీ మంత్రి స్వర్గీయ ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభ మార్కాపురం జిల్లా ఒంగోలు పార్లమెంట్ కాపునాడు ఆధ్వర్యంలో పొదిలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాపునాడు ప్రతినిధులు హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాపునాడు స్టేట్ సెక్రటరీ బండారు రామాంజనేయులు, ఏపీ స్టేట్ మహిళా కాపునాడు ఉపాధ్యక్షురాలు నగుబోతు నిర్మల, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు పోగుల మల్లికార్జునరావు, జిల్లా కాపునాడు ప్రధాన కార్యదర్శి దాసరిపిచ్చయ్య, యువజన అధ్యక్షులు బండారు సురేష్, పార్లమెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దుల శ్రీను, ట్రెజరర్ చెంగలశెట్టి సుధాకర్, మార్కాపురం జిల్లా కన్వీనర్ వెలుగోలు కాశీ విశ్వనాథ్, పొదిలి మండల కాపునాడు అధ్యక్షులు వీరిశెట్టి సురేష్, పొదిలి మండల యువ కాపునాడు అధ్యక్షులు మలిశెట్టి సందీప్, పొదిలి మండల ఉపాధ్యక్షులు చాతరాసి వెంకటేశ్వర్లు, పొదిలి పట్టణ కాపునాడు అధ్యక్షులు ముని శ్రీనివాసులు, పొదిలి మండల మహిళా కాపునాడు అధ్యక్షురాలు గుమ్మడి శిరీష, అమర్నాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పోలు దాసు శీను, ఒంగోలు పార్లమెంట్ కాపునాడు మహిళా కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)**

శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు ఆధ్వర్యంలో ఆదివారం అల్లూరు గ్రామంలోని సచివాలయంలో డాక్టర్ చాపల వంశీకృష్ణ-శాంతకుమారి మిత్రబృందం, బెంగళూరి పెద్ద దాస్ మెమోరియల్ సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జిఆర్ రాధిక విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్పీ రాధిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలను అభినందించారు. అలాగే కొన్ని నెలల ఎయికితం తను ఎవరికీ తెలియనప్పుడు తన తల్లి అస్వస్థతకు గురైన సమయంలో శ్రీరామ్ హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స చేయించామని తెలిపారు. ఆసుపత్రి వైద్యులు, ఐసీయూ సిబ్బంది ఎంతో శ్రద్ధగా, మానవత్వంతో, ధనిక-పేద అనే తేడా లేకుండా అందరికీ సమానంగా చికిత్స అందించారని ఆమె ప్రశంసించారు. ఆసుపత్రి వైద్యులు, సేవల పట్ల తనకు ఎంతో సంతృప్తి కలిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ జాతీయ స్థాయిలో "ఇన్ స్పైరింగ్ ఆర్థోపెడిక్ సర్జన్ ఆఫ్ ఇండియా" అవార్డు సాధించినందుకు గాను డాక్టర్ వంశీకృష్ణని అభినందించి సత్కరించారు. ఈ వైద్య శిబిరంలో 300 మంది పేషెంట్లు పాల్గొని ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, హెచ్‌బి, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, ఆధునిక కంటి పరీక్షలు, పాదాల నరాల స్పర్శ పరీక్ష, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్షలు లాంటి సుమారు రూ.7 వేల రూపాయల విలువగల పరీక్షలు ఉచితంగా పొందడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో సీనియర్ చీఫ్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ చాపల వంశీకృష్ణ, సీనియర్ హైరిస్క్ ప్రెగ్నన్సీ, సంతాన సాఫల్యతా స్పెషలిస్ట్ డాక్టర్ చాపల శాంత కుమారి, జనరల్, ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, జనరల్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ దోనె సృజన్, చిన్న పిల్లలు, పురిటి బిడ్డల వైద్య నిపుణులు డాక్టర్ కలంకుంట్ల గంగా సాగర్‌రెడ్డి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ పురాణపు మహిత, చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ సాయి ప్రసాద్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ ముప్పరాజు దీప్తి, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, డెంటల్, కాస్మోటిక్ సర్జన్ డాక్టర్ కగ్గా చైతన్య ప్రియ, ఫిజియోథెరపీ వైద్య నిపుణులు డాక్టర్ పొక్కినగారి ఏడుకొండలు, జనరల్ మేనేజర్ సురేష్ పల్లా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య శిబిరానికి సహకరించిన అల్లూరు గ్రామస్థులు, శ్రేయోభిలాషులను శాలువా, మొమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన ఒక చిన్నారి తనకు కావాలనే కలను డాక్టర్ శాంతకుమారితో పంచుకుంది. ఆ చిన్నారి ఆశయాన్ని అభినందించిన డాక్టర్ శాంతకుమారి తనకు ఒక పెన్ను బహూకరించి, బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదిస్తూ ప్రోత్సహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బెంగుళూరు జాలయ్య, హరిబాబు, ఆదిశేషు, ప్రశాంత్, షేక్ శ్రీను, సుబ్రహ్మణ్యం, మిట్నసల శాంతారావు, గ్రామ ప్రజలు, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ మణి, నాగరాజు, అనిల్, నరసింహారావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాపుసంఘం ఆధ్వర్యంలో ముద్రగడ పద్మనాభం సంతాప సభ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)**

ప్రకాశం జిల్లా కాపుసంఘం ఆధ్వర్యంలో ఒంగోలు రామనగర్ ప్రకాశం జిల్లా కాపు సంఘం కార్యాలయం నందు ఆదివారం స్వర్గీయ ముద్రగడ పద్మనాభం సంతాప సభ నిర్వహించారు. సభ నందు ముద్రగడ పద్మనాభం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి, వారి కుటుంబానికి మా ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ, వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవ కుమార్, కాపుసంఘం నాయకులు అయినాబత్తిన ఘనశ్యామ్, తోట రామస్వామి, చిట్టెం వెంకటేశ్వర్లు, నరహరి సాంబయ్య, జేష్ట ప్రసాద్, ఉమ్మిడిశెట్టి శ్రీనివాసరావు, నారపుశెట్టి రామమోహన్, నరహరి దుష్యంత్ మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం రాజకీయ ప్రస్తానంలో ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీగా నీతి, నిజాయితీ అంటే ముద్రగడ అని పేరు ప్రఖ్యాతులు సంపాదించి, ఒక చిన్న మాట కోసం తృణపాయంగా మంత్రి పదవి వదిలేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తన ఆస్తులు పోగొట్టుకున్న వ్యక్తి, కాపుజాతి కోసం ఆయన రాజకీయ జీవితం సామాధి అయిందని, కాపు రిజర్వేషన్స్ కోసం, కాపుల ఐక్యత కోసం ఉద్యమం చేస్తే, కాపు కార్పొరేషన్ ఏర్పడి, విదేశీ విద్య, 1లక్ష, 2లక్షల లోన్లు చాల మంది పేద కాపులు లబ్దిపొందారు. ఆయన కాపుజాతి రిజిస్ట్రేషన్లు కోసం ఏన్నో రకాలుగా ప్రయత్నం చేశారు. కానీ ఫలించలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసరావు, సుంకర సాయిబాబా, పసుపులేటి శ్రీనివాసరావు, కొల్లా హనుమంతరావు, శెట్టి పాపారావు, వల్లంశెట్టి హనుమంతరావు, వాసాని అంకబాబు, చెన్నంశెట్టి శివ, లింగిశెట్టి సుబ్బారావు, పేస్ రాంబాబు, సూరినేని పోలేరయ్య, ఆరిక మల్లికార్జునరావు, కామిరియాల వెంకటేశ్వర్లు, ఉంగరాల వెంకటేశ్వర్లు, వల్లంశెట్టి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన ప్రదాయకంగా శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)**

చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద నేతృత్వంలో శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులు క్రొత్త చూపును క్రొత్త రూపును సంతరించుకున్నాయి. సమయపాలనతో పాటు భాషా జ్ఞానానికి సంబంధించిన అంశాలకు స్వామి సత్యాత్మానంద పెద్ద పీట వేస్తున్నారు. ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవన్ లో ఏర్పాటైన కార్యక్రమంలో స్వామి సత్యాత్మానంద వర్ణమాల లోని అల్పప్రాణ మహా ప్రాణ అక్షరాలను ఎలా స్పష్టంగా పలకాలో విద్యార్థులకు నేర్పడంతో పాటు భగవద్గీత శ్లోకాల కంఠస్థ శిక్షణకు శ్రీకారం చుట్టారు. శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతుల వల్ల తమ పిల్లలు మాట్లాడే తీరుతో పాటు పెద్దలను గౌరవించే విధానం మరింత మెరుగుపడిందని చదువు పట్ల శ్రద్ధ కూడా పెరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పాఠశాలల విద్యార్థులతో పాటు పేర్న మిట్ట వంటి ప్రాంతాల నుండి కూడా విద్యార్థులు శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతులకు హాజరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్పీ ఆదేశాలతో లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు

### లాడ్జీల్లోని కార్యకలాపాలపై నిఘా
### అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ
### రికార్డులు నిర్వహణ, సీసీటీవీ కెమెరాలు పనితీరు పరిశీలన
### గెస్టుల వివరాలు, లాడ్జిలో బసచేయుటకు గల కారణాల పై ఆరా




**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 19)**

కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పీ జి రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ పరిధిలోని లాడ్జీలు, డార్మిటరీలను ఆదివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, అక్కడ పరిస్థితులను మైదుకూరు అర్బన్ సిఐ రమణారెడ్డి పర్యవేక్షించారు. లాడ్జీల్లోని ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జిలలో, డార్మిటరీలలో బస చేసిన వ్యక్తుల వివరాలను పరిశీలించి, కొత్త వ్యక్తులు, అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వివరాల పై ఆరా తీశారు. లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహిస్తున్నారా, సీసీటీవీ కెమెరాల నిర్వహణ సరిగా ఉందా లేదా అని ఆరా తీశారు. సరైన గుర్తింపు కార్డులు, ఆధారాలు ఉన్నవారికి మాత్రమే రూములను ఇవ్వాలని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారికి ఎవరికీ రూముల ఇవ్వరాదని, లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సిఐ తెలిపారు. లాడ్జిల్లో బస చేసిన వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే ఆ సమాచారాన్నీ పోలీసుల వారికి అందించాలని, డార్మిటరీస్, లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని లాడ్జీల నిర్వాహకులను సిఐ హెచ్చరించారు. ఈ సోదాల్లో ఎస్ఐ కత్తి వెంకట రమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### మైదుకూరు అర్బన్ సీఐ రమణారెడ్డి




**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 19)**

మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు రహదారిపై వెళ్లే అమాయకుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని మైదుకూరు అర్బన్ పోలీస్ ఇన్స్పెక్టర్ కె రమణారెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ జి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో ఆదివారం పట్టణంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వాహనదారులకు పలు కీలక సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ పత్రాలను ఎల్లప్పుడూ దగ్గర ఉంచుకోవాలని సూచించారు. మితిమీరిన వేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడటం వంటి నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే భారీ జరిమానాలు తప్పవన్నారు. పట్టణంలో రహదారి భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు.





# రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా యువకుడు దుర్మరణం

## అడ్డువచ్చిన జంతువును తప్పించబోయి చెట్టును ఢీ కొట్టిన బొలెరో వాహనం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 19)

ఆదివారం తెల్లవారుజామున వేగంగా వెళ్తున్న వాహనం అడ్డు వచ్చిన జంతువును తప్పించిపోయి అదుపుతప్పి రహదారి ప్రక్కన ఉన్న చింత చెట్టును బలంగా ఢీకొట్టడంతో ఒక యువకుడు దుర్మరణం పాలైన సంఘటన మండలంలోని మల్లవరం-ఉన్న గురవాయపాలెం గ్రామాల మధ్య జరిగింది. పొదిలి-దర్శి ప్రధాన రహదారిలో 6వ కిలోమీటర్ సమీపం వద్ద అన్నమయ్య జిల్లా మదనపల్లి నుంచి విజయవాడకు టమోటా లోడుతో వెళ్తున్న ఏపి 39 డబ్ల్యుహెచ్ 7680 నంబర్ గల బొలెరో వాహనం తెల్లవారుజామున రెండు మూడు గంటల మధ్యలో ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో వాహన చోదకుడుగా ఉన్న బొలెరో వాహన యజమాని అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం బోనమల్లి గ్రామానికి చెందిన షేక్ హర్షద్ వలి (25) దుర్మరణం చెందాడు. వేగంగా చెట్టును ఢీకొట్టడంతో బొలెరో వాహనం ముందు ఉన్న ఇంజన్ భాగం, వెనక ఉన్న టమోటా లోడ్ మధ్యలో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలై నడుములు విరిగి అక్కడికక్కడే చనిపోయాడు. అటుగా వెళుతున్న వాహన చోదకులు ఇచ్చిన సమాచారంతో అర్షద్ వలీ కి చెందిన మిత్రుడు, స్థానిక గడ్డిపాటి వెంకట్ నాగరాజు ప్రమాద సంఘటన తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సంఘటన జరిగిన కొద్దిసేపటికి స్థానిక పోలీసులు విషయం తెలుసుకుని అక్కడికి చేరుకు న్నారు. అప్పటికే అర్షద్ వలి మృతిచెం దాడు. కొడుకు మరణ వార్త తెలుసుకున్న తల్లి షేక్ కమ్మరునిషా కుటుంబ సభ్యులతో కలిసి పొదిలికి చేరుకున్నారు. పొదిలి ఎస్సై రాజేష్ తన సిబ్బందితో సంఘటలో స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని బయటికి తీసి పంచనామా నిమిత్తం పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. హర్షద్ వలికి తల్లి, ఇద్దరు అక్కలు, ఒక చెల్లెలు ఉన్నారు. చేతికి అంది వచ్చిన చెట్టంత కొడుకు, కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండి బరువు బాధ్యతలు మోస్తున్న కుమారుడు మరణంతో ఆ తల్లి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. కుటుంబ సభ్యులు కన్నీటి సంద్రంలో మునిగిపోయారు. పొదిలి ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసి పంచనామా అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకి అప్పగించారు.



### కట్టుకున్నవాడు కాటికెళ్లాడు...
### కడుపున పుట్టినవాడు దూరమయ్యాడు
### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అర్షద్ వలి తల్లి ఆవేదన

పొదిలి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం బోనమల్లి గ్రామానికి చెందిన 25 సంవత్సరాల వాహన చోదకుడు హర్షద్ వలి దుర్మరణం పాలయ్యాడు. ఈ సందర్భంగా కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లి కమ్మరునీషా ఒక్కసారిగా కుప్పకూలి కన్నీటి వేదనలో మునిగిపోయింది. వారి కుటుంబానికి అర్షద్ వలి అన్ని తానై పెద్దదిక్కుగా ఉన్నాడు. అర్షద్ వలి ఏడు సంవత్సరాల వయసులోనే తండ్రిని కోల్పోగా దిక్కులేని ఆ కుటుంబానికి చిన్న వయసులోనే తన మాతృమూర్తికి చేదోడువాదోడుగా ఉంటూ సంసార సాగరాన్ని నెట్టుకొస్తున్నాడు. కుటుంబ బాధ్యతలు భుజానికి ఎత్తుకున్న అర్షద్ వలి వాహన చోదకుడి వృత్తిని ఎంచుకుని జీవనం సాగిస్తూ కుటుంబ పోషణ చూసుకుంటున్నాడు. తల్లి, ఇద్దరు అక్కలు, ఒక చెల్లెలు వివాహాలు చేసి కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో శభాష్ అనిపించుకున్నాడు. వయస్సు పైబడుతున్న కుటుంబ బాధ్యతలు మోస్తున్న తల్లికి తలలో నాలుకల ఆర్థికంగా నిలబెట్టాడు. ముగ్గురు అక్క చెల్లెల వివాహం అనంతరం ఇటీవలనే చోళ మండలం ఫైనాన్స్‌లో సొంతంగా బొలెరో వాహనాన్ని కొనుగోలు చేశాడు. సొంత వాహనంతో కుటుంబ జీవనాన్ని నెట్టుకొస్తూ టమోటా ఇతర పచ్చి పంటల రవాణా ఎగుమతికి తన వాహనం ఉపయోగిస్తూ జీవనం సాగిస్తున్న క్రమంలో ఆదివారం నాటి ఘటన ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. టమోటా లోడ్‌తో విజయవాడ వెళుతున్న వాహనం అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టి మృతి చెందడంతో చేతికి అంది వచ్చిన చెట్టంత కుమారుడు మరణం ఆ కుటుంబం జీర్ణించుకోలేక తలడిల్లుతోంది.

# రాయితీ రుణాలతో పేదలు ఆర్థికంగా ఎదగాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు
## పల్నాడు జిల్లాలో 1లక్ష,
## వినుకొండలో 20వేల మంది నిరుద్యోగులకు రుణాలు అందించడమే లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 19)

పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. ఎస్బిఐ ఆధ్వర్యంలో వినుకొండ చీఫ్ విప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన మెగా రుణమేల కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల నరసరావుపేటలో బ్యాంకుల రుణమేల కార్యక్రమం నిర్వహించగా సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ హాజరు కావడం జరిగింది అన్నారు. పేద కుటుంబాలు ఆర్థిక ప్రగతి సాధించాలని లక్ష్యంతో ఇండియన్ ప్రభుత్వం బ్యాంకుల రుణమేళాలు నిర్వహించి రైతు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లాలో 1లక్ష, వినుకొండ నియోజకవర్గం లో 20వేల మంది నిరుద్యోగులకు రాయితీ రుణాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని రాయితీ రుణాలు పొంది ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో నిరుద్యోగులకు ఒక రాయితీ రుణం కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి నిరుద్యోగులకు మొండి చేయి చూపారున్నారు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయకుండా లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకుని రాష్ట్రాన్ని 10 లక్షల కోట్లు అప్పుల్లో నెట్టి వేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి అన్నారు. 7సార్లు ఆర్టీసీ చార్జీలు, 9సార్లు కరెంటు చార్జీలు, పెట్రోల్ డీజిల్ చార్జీలు పెంచి జగన్మోహన్ రెడ్డి ప్రజలను దోచుకున్నాడు అని విమర్శించారు. వైసిపి పాలనలో చేసిన అప్పులు చెల్లిస్తూ మరోవైపు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అభివృద్ధి పనులు చేపడుతూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తున్నారన్నారు. రాష్ట్రానికి నూతన పరిశ్రమలు వస్తున్నాయని, ఇప్పటి 23 లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి రావడం జరిగిందని దీని ద్వారా 10 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రావటం జరిగిందన్నారు. ఇలా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ఓటమి ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ రుణాలు పొంది యూనిట్ల ద్వారా లాభాలు సాధించి పేదలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. రుణమేలకు పల్నాడు జిల్లా ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ రవికుమార్ ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ క్రింద పడి చిన్న ఏసులు (49) మృతి



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జులై 19)

బేస్తవారిపేట మండలం చిన్న ఓబినేనిపల్లి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ క్రింద పడి చిన్న ఏసులు (49) మృతి చెందారు. అదే ట్రాక్టర్‌లో గ్రామ సమీపంలోని ఓ ప్రాంతం నుంచి చెట్టు మొద్దులను తీసుకొని గ్రామానికి వస్తుండగా ఏసులు ట్రాక్టర్ కింద పడ్డారు. తీవ్రంగా గాయపడ్డ సమయంలో అదే ట్రాక్టర్‌లో మార్కాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చిన్న ఏసులు మృతి చెందినట్లుగా వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భక్తి పారవశ్యంలో శ్రీ జగన్నాథ రథయాత్ర

## రథాన్ని లాగి ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి
## పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు







(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 19)

మార్కాపురం జిల్లా కంభం పట్టణంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం ఆదివారం భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని శ్రీ జగన్నాథ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి సంప్రదాయబద్ధంగా రథాన్ని లాగి రథయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ జగన్నాథ స్వామివారి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమం ముగింపులో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తెలుగు దేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంభం ఎస్‌ఐ శివకృష్ణారెడ్డి తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుక కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 19)
కందుకూరు పట్టణంలోని శ్రీ సీతారామ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం కరేడు గ్రామానికి చెందిన పేరూరి రాము, సౌభాగ్య లక్ష్మి దంపతుల కుమారుడు, కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. వారిద్దరినీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు గుర్రం వెంకట్రావు, కోట సురేంద్ర, గుర్రం అల్లూరయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, గుర్రం వెంకటసుబ్బయ్య, కోట వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సమస్యల పరిష్కారానికై ప్రజా దర్బార్

### ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆయన స్వీకరించారు. టిట్కో ఇళ్ల సమస్యలు, స్థానికంగా ఉన్న సమస్యలను ఆయనకు వివరించారు. సమస్యల పై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశాల జారీ చేశారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పెంకుటిల్లుకు అగ్ని ప్రమాదం





(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, జులై 19)
మండలంలోని గంగవరం గ్రామంలో పెంకుటింటిలో మలసాని శేషయ్య, అతని భార్య రత్తమ్మ నివాసం ఉంటున్నారు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో విద్యుత్ మీటర్ వద్ద షార్ట్ సర్క్యూట్ వలన మంటలు వచ్చి పెంకుటిల్లు పూర్తిగా తగలబడింది. ఒంగోలు నుండి ఫైర్ సర్వీస్ వారు వచ్చి మంటలు ఆర్పారు. ఇంటిలో 40 పొగాకు బేళ్లు ఉన్నాయి. అవి పూర్తిగా తగలబడ్డాయి. ఇంటిలో ఇనుప బీరువాలో కొత్త డబ్బు, బంగారం ఉందని శేషయ్య తెలిపారు.

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ తరగతులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)
ప్రకాశం జిల్లా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఒంగోలు యుటిఎఫ్ భవనం నందు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఆదివారం టెట్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు ప్రారంభిస్తూ యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయ సంక్షేమం కోసం సర్వీస్ మేటర్, ఆర్థిక అంశాలు, ప్రత్యేకించి టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని జాతీయ స్థాయిలో ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సుప్రీంకోర్టులో కూడా రిట్ పిటిషన్ వేసిందని, దానిని కూడా సుప్రీంకోర్టు కొట్టి వేసిన నేపథ్యంలో ఉపాధ్యాయుల లోకానికి టెట్ మెటీరియల్ తయారు చేసి అతి తక్కువ ఖర్చుతో అందించడం జరిగిందన్నారు. అదే విధంగా మోడల్ టెస్ట్ పేపర్స్‌ని కూడా తయారు చేసి ఇచ్చిందన్నారు. ప్రత్యేక టెట్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ యుటిఎఫ్ చేసిన పోరాటల వలన రాష్ట్ర ప్రభుత్వం వచ్చే డిసెంబర్ నెలలో స్పెషల్ టెట్ నిర్వహిస్తామని హామీ ఇచ్చిందని తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి






అబ్దుల్ హై ప్రిన్సిపల్‌గా టెట్ క్లాసులను నిర్వహించడం జరిగింది. ఆదివారం టెట్ క్లాసులు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇంగ్లీష్ మెథడాలజీ ఇంగ్లీష్ కంటెంట్ బి ప్రసాద్ బోధించారు. మధ్యాహ్నం డాక్టర్ జొన్నలగడ్డ సర్దార్ పాపారాయుడు సోషల్ మెథడాలజీ కంటెంట్‌ను బోధించడం జరిగింది. ఈ ఉచిత తరగతులను సుమారు వంద మంది ఉపాధ్యాయులు ఉపయోగించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి ఎన్ చిన్న స్వామి, సీనియర్ నాయకులు డి వీరాంజనేయులు, హరిబాబు, ఆర్ నారాయణ, ఎం మాలకొండయ్య, కొల్లూరు వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కుపాదం

### ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు
### పేకాట ఆడుతున్న స్థావరం పై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి
### రూ.9580 నగదు స్వాధీనం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 19)
ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల పై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రకాశం జిల్లా కొత్తపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈతముక్కల, మడనూరు గ్రామల శివారులో ఆదివారం సాయంత్రం సమయంలో పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ ఇంచార్జ సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ కె మరిది నాయుడు వారి సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.9580 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వారి పై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు నిమిత్తం కొత్తపట్నం పోలీస్ స్టేషన్లో టాస్కోర్స్ పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూద క్రీడలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

# కామినేని అంకమ్మ తల్లి తిరుణాల కార్యక్రమంలో యువ నాయకుడు ఆకుపాటి

(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 19)
వలేటివారిపాలెం మండలం చుండి గ్రామం నందు గ్రామదేవత అంకాలమ్మ తిరుణాల సందర్భంగా కామినేని వీరాంజనేయులు (బెంగళూరు) ఏర్పాటు చేసిన స్వామి వారి కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని స్వామి వారి మొక్కలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కంట కోటయ్య, కామినేని వెంకటేశ్వర్లు, కామినేని వీరాంజనేయులు, గంధం రత్నంరాజు, గిన్నెల హర్ష, తిరుమలశెట్టి వెంకట్రావు, కామినేని మాధవ, విలేకరులు బండి రమేష్ , అరియరం ఏడుకొండలు, ఇతరులు పాల్గొన్నారు.



## కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ నూతన కార్యవర్గం త్వరలో ప్రమాణస్వీకారం

### ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపిన కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ







(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జులై 19)
ఆదివారం బద్వేల్ పట్టణంలోని ఎన్జీవో హోం కార్యాలయంలో జిల్లా సంఘం మొదటి సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా త్వరలో నూతన కార్యవర్గం చేయబోయే ప్రమాణ స్వీకారం పై పలు అంశాలు జిల్లా నలుమూలల నుండి వచ్చిన కార్యవర్గ సభ్యులతో చర్చించారు. అనంతరం జిల్లా కార్యవర్గంలో కేటాయించిన వివిధ హోదాల కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కేవి సుబ్బారావు, కడప జిల్లా ఆర్య సంఘం రూరల్ సెక్రెటరీ సివి నాగేశ్వరరావు, కోశాధికారి పద్ధతి చంద్రశేఖర్, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గురు ప్రసాద్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కారంపూడి భార్గవ్, కడప జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు సన్నుతి హేమంత్, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్, పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేసు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పోషకాల గని.. తర్బూజా



సీజన్‌ను బట్టి మన జీవనశైలిలోనూ కొన్ని మార్పులు చేసుకోవాలి. ప్రత్యేకించి వేసవి కాలంలో శరీరానికి చలువనిచ్చే పండ్లను, కూరగాయలను ఆహారంలో తప్పకుండా భాగం చేసుకోవాల్సిందే. కాలానుగుణంగా లభించే పండ్లను అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయిలు పెరగడమే కాకుండా కాలక్రమేణా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇక ఎండ వేడిమి నుంచి శరీరానికి తక్షణ శక్తినందించే పండ్లు ఎన్నో ఉన్నప్పటికీ తర్బూజా ప్రత్యేకత వేరని చెబుతున్నారు.

పోషకాలు పుష్కలం!

ఈ పండులోని వివిధ పోషకాలు శరీరంలో నీటి స్థాయిలను పెంచి డీహైడ్రేట్ కాకుండా కాపాడతాయి.

ఇందులోని ఫైబర్ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచి మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

తర్బూజాలో విటమిన్-ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది కంటి సమస్యలను దూరం చేయడమే కాకుండా కంటి చూపు సామర్థ్యాన్ని పెంచుతుందట.

క్యాలరీలు తక్కువగా ఉండే ఈ పండును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీర బరువును నియంత్రించుకోవడంలో సహాయపడుతుంది.

ఈ పండుని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందట.

ఈ పండులోని పోషకాలు ఒత్తిడి, ఆందోళన సమస్యలను తగ్గించడమే కాకుండా కురుల సంరక్షణకు కూడా ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు.

ఇన్ని ప్రయోజనాలున్నందుకే సమ్మర్‌లో ఈ పండును కచ్చితంగా డైట్‌లో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# కాళ్ల నొప్పులు తగ్గాలంటే...

ఆఫీసుల్లో కాళ్లు వేలాడేసుకుని గంటల పాటు కూర్చోవడం, ఉద్యోగాల రీత్యా ఎక్కువ సేపు నిలబడే ఉండటం, దూరాభారాలు నడవడం, చాలా సమయం పాటు నిల్చొనే వంట చేయడం... కారణం ఏదైనా వీటన్నింటివల్లా మహిళలకు కాళ్ల నొప్పులు సహజం.

ఆఫీసుల్లో కాళ్లు వేలాడేసుకుని గంటల పాటు కూర్చోవడం, ఉద్యోగాల రీత్యా ఎక్కువ సేపు నిలబడే ఉండటం, దూరాభారాలు నడవడం, చాలా సమయం పాటు నిల్చొనే వంట చేయడం... కారణం ఏదైనా వీటన్నింటివల్లా మహిళలకు కాళ్ల నొప్పులు సహజం.



ఇలాంటప్పుడు ఈ చిట్కాలు పాటిస్తే కాస్త ఉపశమనం కలుగుతుంది.

నొప్పిగా ఉన్నప్పుడు కాళ్లకి కాస్త విశ్రాంతి ఇవ్వండి. ముఖ్యంగా ఎక్కువ సేపు నిలబడకుండా కూర్చోవడం మంచిది. నిద్రించేటప్పుడు కాళ్ల కింద రెండు దిండ్లు పెట్టుకోవాలి. ఇలా పాదాలను గుండె స్థాయి కంటే కొంచెం ఎత్తులో ఉంచితే వాపు, నొప్పి తగ్గుతాయి.

కాళ్ల వాపులు, కండరాల నొప్పులు ఉన్నప్పుడు హాట్ అండ్ కోల్డ్ థెరపీ చక్కగా పనిచేస్తుంది. ఐస్ ముక్కలను కాటన్ వస్త్రంలో చుట్టి 15 నిమిషాల పాటు నొప్పి ఉన్న చోట పెట్టండి. లేదంటే గోరువెచ్చని నీటిలో కొంచెం ఉప్పు వేసి కాళ్లు పెడితే రక్త ప్రసరణ మెరుగుపడి ఉపశమనం దొరుకుతుంది.

నువ్వుల నూనె లేదా ఆవనూనెను కొద్దిగా వేడి చేసి, కాళ్లకు సున్నితంగా మసాజ్ చేయడం వల్ల కండరాలు వదులవుతాయి. పసుపులోని యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

శరీరం డీహైడ్రేట్ అయిత్త కండరాల తిమ్మిర్లు వస్తాయి. కాబట్టి దాహం వేసినా లేకున్నా తగినన్ని నీళ్లు తాగడం మర్చిపోకండి.

రోజువారీ పనుల మధ్యలో చిన్నపాటి స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి. కూర్చున్న చోటే పాదాలను అటు ఇటు తిప్పడం, వేళ్లను కదిలించడం వంటివి కాళ్లను సౌకర్యంగా మారుస్తాయి. మడమల నొప్పి ఉంటే హీల్స్ వాడటం తగ్గించండి. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా నొప్పి, వాపు తగ్గకపోతే తప్పక వైద్యుల్ని సంప్రదించాలి.

# చెమటతో తిప్పలా?



ఎండలో పొరపాటున బయట అడుగుపెట్టామంటే చాలు... చెమటతో ఒళ్లంతా తడిసిపోతుంది. శరీరానికి పట్టింది కాసేపటి ఆరిపోతుంది. కురులతోనే సమస్య. ఓ పట్టాన ఆరదు. పైగా దుర్వాసన, ఇన్‌ఫెక్షన్లు. తిప్పలు తప్పాలంటే... ఈ చిట్కాలు ప్రయత్నించండి.

ఎండలో పొరపాటున బయట అడుగుపెట్టామంటే చాలు... చెమటతో ఒళ్లంతా తడిసిపోతుంది. శరీరానికి పట్టింది కాసేపటి ఆరిపోతుంది. కురులతోనే సమస్య. ఓ పట్టాన ఆరదు. పైగా దుర్వాసన, ఇన్‌ఫెక్షన్లు. తిప్పలు తప్పాలంటే... ఈ చిట్కాలు ప్రయత్నించండి.

తలలో చెమట తగ్గాలంటే ముందు చేయాల్సింది కేశ ఉత్పత్తులను మార్చడమే. ఈకాలం జిడ్డుగా ఉండే నూనెలు, క్రీమీ షాంపూలకు దూరంగా ఉండాలి. వీటికి మాడునుంచి విడుదలయ్యే నూనెలు, దుమ్మూ చేరి సూక్ష్మజీవులకు ఆవాసాలుగా మారతాయి. కాబట్టి, నీటి, జెల్ ఆధారిత షాంపూలను ఉపయోగించాలి.

ఎండ వేడి నుంచి తప్పించుకోవడానికి చల్లదనం కోసం వెదుకుతుంటాం కదా! కురులకీ అది అవసరమే. అందుకని తలస్నానానికి ముందు కలబంద గుజ్జును కానీ, పుదీనా రసాన్ని కానీ మాడుకి పట్టించండి. ఇవి ఇన్‌ఫెక్షన్లను దూరంగా ఉంచడంతోపాటు, మాడునీ తాజాగా ఉంచుతాయి.

ప్రతి రెండు రోజులకోసారి తలస్నానం తప్పనిసరి. అప్పుడు మాడు శుభ్రంగా ఉంటుంది. అయితే కురులు పూర్తిగా ఆరాకే జడ వేసుకోవాలి. జడనీ వీలైనంత వదులుగా వేసుకోండి. తలమీద నేరుగా పడే ఎండ కూడా చెమటకి కారణమే. కాబట్టి, ఎండలోకి వెళు_న్నప్పుడు కాటన్, గాలి ప్రసరణ బాగుండే వస్త్రాలు లేదా టోపీతో తలని కవర్ చేయడం అలవాటు చేసుకుంటే మంచిది. చెమట నుంచి పూర్తిగా తప్పించుకోవడం కష్టం. కానీ కొన్ని జాగ్రత్తలతో సమస్యల నుంచి తప్పించుకోవచ్చు. కురులనీ ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ప్రయత్నించండి మరి.

# రోజ్ వాటర్ ఇలా కూడా




సౌందర్య పోషణకి వంటింటి చిట్కాలు పాటించే వాళ్ల దగ్గర తప్పక ఉండేదేదంటే రోజ్ వాటరే గుర్తొస్తుంది కదూ! దీన్ని ఫేస్ ప్యాక్‌లకే కాదు.. ఇంకా చాలా రకాలుగానూ వాడొచ్చని తెలుసా?

సౌందర్య పోషణకి వంటింటి చిట్కాలు పాటించే వాళ్ల దగ్గర తప్పక ఉండేదేదంటే రోజ్ వాటరే గుర్తొస్తుంది కదూ! దీన్ని ఫేస్ ప్యాక్‌లకే కాదు.. ఇంకా చాలా రకాలుగానూ వాడొచ్చని తెలుసా?

జుట్టు నిర్జీవంగా, గడ్డిలా కనిపిస్తోందా? అయితే రోజ్ వాటర్ స్ప్రే చేసి, ఆపై నెమ్మదిగా దువ్వండి. తేమ అంది, కురులు మెరుస్తాయి. మెత్తగా నిగనిగలాడుతూ కనిపించాలంటే గులాబీ నీటికి కొన్ని చుక్కలు ఆర్గాన్ ఆయిల్‌ని కలిపితే సరి.

సరిగా నిద్ర లేకపోయినా... బాగా అలసిపోయినా ఆ ప్రభావం కనిపించేది కళ్ల దగ్గరే కదూ! రోజ్ వాటర్‌ని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచండి. తరవాత బయటకు తీసి, కాటన్ ప్యాడ్ మీద చిలకరించండి. ఆపై వాటిని కళ్లమీద ఉంచి, కాసేపు విశ్రాంతి తీసుకుంటే సరి. కళ్ల వాపు, ఎర్రదనం, అలసట... అన్నిటినీ మటుమాయం చేస్తుంది.

ఎండ వేడి, ఏసీ చల్లదనం ఏవైనా ముఖాన్ని నిర్జీవంగా మారుస్తాయి. అలాంటప్పుడు ముఖమ్మీద దీన్ని స్ప్రే చేసుకోండి. తేమను అందించడమే కాదు... తాజాగానూ మారుస్తుంది. పైగా మేకప్ వేసుకున్నా పనిచేస్తుంది. మిస్ట్‌లా పనికొస్తుంది కాబట్టి, బ్యాగులో తప్పక ఉంచుకోండి మరి.

ఎండలో కాసేపు ఉంటే చాలు చర్మం ఎర్రబడిపోతుంది చాలామందికి. ఆపై దురద, మంట. అలాంటప్పుడు చర్మాన్ని మరింత ఇరిటేట్ చేయని, ఇన్‌ఫ్లమేషన్ పెంచని పరిష్కారాలు కావాలా? అయితే రోజ్‌వాటర్‌ని కలబంద గుజ్జుతో కలిపి రాస్తే చాలు.

లిప్‌బామ్ ఎంత రాసినా ప్రయోజనం లేదా? ముందు కాస్త రోజ్‌వాటర్ పట్టించి, తరవాత లిప్‌బామ్ రాయాలి. దీనివల్ల తేమ ఎక్కువసేపు ఉంటుంది. పెదాలూ మృదువుగా కనిపిస్తాయి.

# కళ్ల కింద నల్లటి వలయాలు తగ్గాలంటే..



కళ్ల కింద నల్లటి వలయాలు.. చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అయితే ఈ సమస్యను కొన్ని సహజ చిట్కాలతోనే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

కళ్ల కింద నల్లటి వలయాలు.. చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అయితే ఈ సమస్యను కొన్ని సహజ చిట్కాలతోనే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

కారణాలేమిటి?నిద్రలేమి, అలసట, కంప్యూటర్/మొబైల్ ఎక్కువసేపు వాడడం, ఒత్తిడి, పోషకాహార లేమి, తగినన్ని నీళ్లు తీసుకోకపోవడం.. ఇలా చాలా అంశాలు కళ్ల కింద నల్లటి వలయాలకు కారణం కావచ్చంటున్నారు నిపుణులు. అదేవిధంగా హైపర్ పిగ్మెంటేషన్, వృద్ధాప్యం, ఎగ్జిమా, కొన్ని రకాల ఎలర్జీలు, ఎండలో ఎక్కువగా తిరగడం, మేకప్ పూర్తిగా తొలగించుకోకపోవడం.. వంటి కారణాల వల్ల కూడా కళ్ల కింద చర్మం నల్లగా మారే అవకాశం ఉందంటున్నారు.


**ఈ మార్పులు తప్పనిసరి!**

ఈ సమస్య పరిష్కారం కోసం జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలి. పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు రోజూ కనీసం 7-8 గంటలు కంటి నిండా నిద్ర పోవాలి. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగాన్ని తగ్గించాలి. ఒత్తిడి, ఆందోళనల నుంచి దూరంగా ఉండాలి. ఇందుకోసం ధ్యానం, యోగా.. మొదలైన వాటిని జీవనశైలిలో భాగం చేసుకోవాలి అని సూచిస్తున్నారు నిపుణులు.

**ఈ సహజ చిట్కాలతో..**

ముఖాన్ని శుభ్రపరచుకోవడం కోసం చర్మతత్వానికి సరిపడే సబ్బులను ఎంచుకోవాలి.

మధ్యాహ్నం లంచ్ తర్వాత చాలామందికి నిద్ర ముంచుకొస్తుంటుంది. అయితే పని వల్లో, ఇతర కారణాల వల్లో ఆ నిద్రను ఆపుకోవడం.. లేదా కాఫీ, టీలతో నిద్రను దూరం చేసుకోవడం చేస్తుంటారు. ఇది మంచిది కాదు. ఇంట్లో ఉండే వారు వీలైతే మధ్యాహ్న సమయంలో కాసేపు కునుకు తీయడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. అయితే అది అరగంటకు మించకుండా చూసుకోవడం మంచిది. అర్ధరాత్రి వరకు మేల్కొనకుండా సాధ్యమైనంత త్వరగా నిద్రకు ఉపక్రమించాలి. దీనివల్ల కళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. ఒత్తిడి, ఆందోళన కలిగించే వ్యక్తులు, వస్తువులకు పూర్తి దూరంగా ఉండాలి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వాడకాన్ని తగ్గించాలి.యితే కళ్ల కింద నల్లటి వలయాలు ఒక్కోసారి అంతర్లీనంగా ఉండే కొన్ని ఆరోగ్య సమస్యలకు కూడా సంకేతం కావచ్చు. అందువల్ల పైన చెప్పిన చిట్కాలు పాటించినా సమస్య తగ్గకపోతే.. అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలి.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com